కథ

# ఎస్! నేనింతే!

''మొండిదానివే..అనుకున్నది సాధించావ్'' బి.యిడి ఎంట్రన్స్ ఫలితాలు వచ్చిన రోజున పేపర్లో నా రాంక్ చూసి అన్నారు నాన్న.

గర్వంతో కూడిన నవ్వు విరిసింది నా ముఖం మీద.

ఎంసెట్‌లో అన్నయ్య రాంక్ తెచ్చుకుంటే అది వాడి పట్టుదలట. ఎవరి సహకారం లేకపోయినా కేవలం నా కృషితోనే బి.యిడిలో సీటు తెచ్చుకుంటే అది నా మొండితనం!

నాన్న మాటలకి బాధపడలేదు నేను. నాకు ఊహ తెలిసిందగ్గర్నుండి ఇంట్లో వాళ్ళందరూ నాకు తగిలించిన బిరుదు 'మొండిపిల్ల' అని. బి.యస్సీ అవగానే బి.యిడి. ఎంట్రన్స్ రాస్తానన్నాను. ఆడపిల్లకి ఇంతకన్నా చదువు అనవసరం. త్వరగా పెళ్ళి చేసి 'బరువు' దించుకుంటామన్నారు ఇంట్లో వాళ్ళు. నేను ఒప్పుకోలేదు. పెళ్ళి వద్దూ పాడూ వద్దూ. ముందర బి.యిడి. చేసి ఉద్యోగం సంపాదించుకోనివ్వండి అన్నాను.

''ఎంత చదివితే మాత్రం ఆడది వంట చెయ్యక తప్పుతుందా? పిల్లల్ని కనక తప్పుతుందా? ఆ చదువూ, ఉద్యోగం అయ్యాక చేద్దువుగానిలే పెళ్ళి చేస్తే ఈ వయసులోనే చెయ్యాలి. ఏళ్ళు ముదిరితే ఈ అందం, నాజూకుతనం ఉండవు. అప్పుడు ఎవరికీ నచ్చవు ఆలోచించుకో'' కోప్పడింది అమ్మ.

''అప్పుడు కట్నం రేటు పెరిగినా పెరగచ్చు'' అమ్మ మరిచిపోయిన డైలాగు గుర్తు చేశాను నేను.

''అందుకే మరి అన్నీ తెలిసీ ఇప్పుడే పెళ్ళొద్దు అంటావెందుకు? మొండిదానివి కాకపోతేనూ'' దీర్ఘం తీసింది అమ్మ.

''ఎందుకంటే నేను నేనుగా నిలబడాలని''

''నేను నీలాగా చదువుకున్నానా? సంపాదిస్తున్నానా? అయితే ఏం? హాయిగా సంసారం చేయలేదా? మిమ్మల్ని కని పెంచలేదా''

''నీ జీవితంలో మాత్రం అసంతృప్తి లేదంటావా'' సూటిగా అమ్మ వంక చూస్తూ అన్నాను.

''నాకేం లోటు? దేవుడు లాంటి భర్త.. ముత్యాల్లాంటి పిల్లలు''

''అని నీకు నువ్వు సరిపెట్టుకుంటున్నావు. నాన్న అభిప్రాయాలు నీకు నచ్చకపోయినా ఆ విషయం పైకి వ్యక్తం చేయవు. నీలో నువ్వే మధనపడతావు తప్ప. ఆర్థిక స్వాతంత్ర్యం లేని చోట భావ స్వాతంత్ర్యం వుండదు''

''సరేలే ఏదో పాతకాలం దాన్ని నా గొడవ ఎందుకులే కానీ నీ చదువయ్యా ఉద్యోగం వచ్చేసరికి పెళ్ళీడు దాటిపోదూ! అప్పుడు నీకు తగిన వాడు ఎక్కడ దొరుకుతాడు?''

''చూడు దివ్యా! ఇక మాటలనవసరం. ఇప్పుడు చదువుకీ ఖర్చు చేసి ఆనక కట్నాలు ఇచ్చుకునే స్తోమత నాకు లేదు. గంతకుతగ్గ బొంత అన్నట్టు మనకి తగిన సంబంధం ఖాయం చేస్తాను'' అన్నారు నాన్న.

''నాకు ఏ బొంతా వద్దిప్పుడు. దయచేసి నన్ను చదువుకోనివ్వండి''

దీర్ఘంగా నిట్టూర్చాడు నాన్న.

''నువ్వు మొండిదానివే కాదు, పరిస్థితి ఇదీ అని చెప్పినా అర్థం చేసుకోలేని మూర్ఖురాలివి'' కోపం వచ్చింది నాన్నకి.

బెదరలేదు నేను. అన్నయ్య విషయంలో సంభవమైన విషయాలే నాదాకా వచ్చేసరికి అసంభవం అయిపోతున్నాయి.

ఏదో నిర్ణయానికి వచ్చినట్టు అన్నారు నాన్న.

''సరే నీ ఇష్టప్రకారమే బి.యిడి. ఎంట్రన్స్ రాయి. కానీ ఒక సంగతి గుర్తుపెట్టుకో. గవర్నమెంటు కాలేజీలో సీటు వస్తేనే చదివిస్తాను. ప్రయివేటు కాలేజీలో డొనేషన్ కట్టి చదివే ప్రశ్నే లేదు.''

తలాడించాను.

బి.యిడి. ఎంట్రన్స్ రాయడానికి ఒప్పుకున్నారు.

అది చాలు నాకు. ఇది నాకు అంది వచ్చిన ఒకే ఒక అవకాశం. ఇప్పుడు రాంక్ తెచ్చుకోకపోతే నాన్న చూపించిన సగటు మానవుడిని కట్టుకొని కట్నాలు, బొట్టూ దగ్గర్నుండి పిల్లల్ని కనడం వరకూ వాడి ఇష్టప్రకారమే నడుచుకొంటూ, వాడు తిట్టినా, కొట్టినా, తన్నినా వేరే దిక్కులేక వాడినే శరణు కోరుతూ...

బాబోయ్ వద్దు..వద్దు అంతకన్నా తలకిందులుగా తపస్సు చేసయినా ఎంట్రన్స్‌లో రాంకు తెచ్చుకోవాలి. ఏ ట్యూషన్‌లోనూ చేరకుండానే బి.యస్.సి వరకూ ఫస్ట్ క్లాసులోనే పాసవుతూ వచ్చాను. కానీ పరీక్షలు వేరు. పోటీ పరీక్షలు వేరు. కోచింగ్ లేకుండా పోటీ పరీక్షల్లో రాంక్ తెచ్చుకోలనా? కోచింగ్‌లో చేరి ప్రిపేర్ అవడానికి నాన్న ఒప్పుకోరు. ఆడపిల్ల మీద ఖర్చు పెట్టడం శుద్ధ దండగ అని ఆయన ఉద్దేశ్యం.

కోచింగ్ సెంటర్లో చేరిన నా స్నేహితులనడిగి మెటీరియల్ తెచ్చుకున్నాను. పట్టుదలగా, మావాళ్ల భాషలో చెప్పాలంటే మొండిగా చదివాను. ఎలాగైతేనేం గవర్నమెంటు కాలేజీలో సీటు తెచ్చుకున్నాను. నేను కోరుకున్న భవిష్యత్ సాధానికి మొదటి సోపానమిది. నా ఆనందానికి అవధులు లేవు.

అమ్మ కనీసం పాయసం కూడా చేయలేదు. అదే అన్నయ్య ఎం.సెట్‌లో సీటు తెచ్చుకుంటే ఫ్రెండ్స్ అందర్నీ పిలిచి పార్టీ ఇచ్చాడు.

మనసుకి కష్టమనిపించినా విజయం తెచ్చిన ఆనందంలో బాధని మరచిపోయాను.

ఆ ఏడాదే డి.యస్.సి. నోటిఫికేషన్ పడింది. డి.యస్.సి. పరీక్ష రాసి టీచర్ ఉద్యోగం సంపాదించుకున్నాను. అన్నయ్య ఇంజనీరింగ్ పూర్తయి వేరే స్టేట్ వెళ్ళిపోయాడు ఉద్యోగం కోసం.

స్వావలంబన ఒకటే కాదు నా ధ్యేయం. పెళ్ళి విషయంలో కూడా నాకు కొన్ని నిశ్చితాభిప్రాయాలున్నాయి. కట్నాలు, లాంఛనాలతో ముడిపడే వివాహ బంధం ఓ బిజినెస్ ఎగ్రిమెంట్‌లా అనిపిస్తుంది నాకు. కట్నం ప్రసక్తి లేకుండా నాకిష్టమైన వ్యక్తిని చేసుకోవాలని నా కోరిక. అమ్మా, నాన్నకి ఆ విషయం స్పష్టం చేద్దామనుకునేంతలో వచ్చిందో సంబంధం.

ఆ రోజు నేను ఇంటికి వెళ్ళగానే వికసించిన ముఖంతో వచ్చింది అమ్మ.

''దివ్యా! అదృష్టవంతురాలివే తల్లీ! అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుట. మొన్న నీ స్నేహితురాలి పెళ్ళిలో నిన్ను చూశాడుట. బాగా నచ్చావుట. రేపు వాళ్ళు కుటుంబమంతా వచ్చి నిన్ను చూస్తారుట'' గుక్క తిప్పుకోకుండా చెప్పుకుపోతోంది అమ్మ.

''అంచేత రేపు శెలవుపెట్టు. దేవుడి దయవల్ల ఈ సంబంధం ఖాయం అయిపోతే మా బాధ్యత తీరిపోతుంది. అయినా నువ్వు వాళ్ళకి నచ్చావు కాబట్టి రేపటి పెళ్ళి చూపులు కేవలం ఫార్మాలిటీసే. కోరి వచ్చారు కాబట్టి కట్నం విషయంలో అంత పట్టుదలగా ఉండరులే'' అన్నారు నాన్న.


నాకంతా అయోమయంగా ఉంది.

అమెరికా సంబంధం చేసుకుంటే మరి ఉద్యోగం?

ఎంత కష్టపడి సంపాదించుకున్నాను?

ఆ మాటే అంటే అమ్మ ఆశ్చర్యంగా చూసింది నా వైపు.

''నీ ఉద్యోగమేంటే బోడి ఉద్యోగం. అబ్బాయి సంపాదించే డాలర్లతో పోలిస్తే అదెంత? ఊరికే మొండిగా వాదించకు'' అన్నది.



మర్నాడు వచ్చారు వాళ్ళు. అబ్బాయి మంచి రంగుతో ఆరోగ్యంగా ఉన్నాడు. మరి అమెరికా తిండీ, అమెరికా వాతావరణం కదా! అబ్బాయి అక్కలు కాబోలు వచ్చిన దగ్గర్నుండీ చూపుల బాణాలతో నన్ను శల్య పరీక్ష చేశారు. చాలామంది అమ్మాయిలకంటే నేను చాలా బాగుంటాను అంటారు అందరూ. అది నిజం కూడా.

నాకు తప్ప అందరికీ సంతృప్తిగానే ఉంది. నా అభిప్రాయాలూ, ఆలోచనలూ అతనితో చెప్పాలి. ఒప్పుకుంటే సరే. లేకపోతే సాఫ్ట్‌వేర్ ఇంజనీరైనా, స్కూల్లో అటెండరైనా ఒకటే నాకు.

''నేను ఆమెతో ఒంటరిగా మాట్లాడాలి'' అన్నాడతడు. నా వాణి వినిపించడానికి సువర్ణావకాశం దొరికింది నాకు. అందరూ పక్క గదిలోకెళ్ళారు.

నేనూ, నా ఎదురుగా అతడూ, నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ చిన్నగా దగ్గాడు తడు.

తలెత్తి చూశాను.

కళ్ళలోకి గుచ్చుతున్నట్టు చూశాడ అలా చూడ్డం అమెరికా స్టయిలు కాబోలు.

''మీకు వీసా, పాస్‌పోర్టు అరేంజి చే న్నాను. మన పెళ్ళయ్యాక ఇద్దరం కలిసే వెళ్ళచ ఏమంటారు'' అన్నాడు.

''నా ఉద్యోగం వదులుకొని రావడ కి నేను సిద్ధంగా లేను'' అర్థం కానట్టు చూశాడ ు.

''బి.యిడి. చదివి గవర్నమెంటు ద్యోగం చేస్తున్న నాకు ఇంత భద్రమైన ఉద్యోగ అక్కడ దొరుకుతుందని నేననుకోను. కాబట్టి ంరక్కడి ఉద్యోగం మానేసి ఇక్కడే ఏదైనా మంచి కంపెనీలో జాబ్‌కి ట్రై చెయ్యండి. అప్పుడు మిమ్మల్ని చేసుకోవడానికి నాకేం అభ్యంతరం లేదు.''

విస్తుపోయినట్టయి సర్దుకున్నాడతడు.

''మీరు తెచ్చుకునే నాలుగువేల కోసం, నెలకి లక్ష రూపాయలు సంపాదించుకునే నన్ను అక్కడి ఉద్యోగం వదులుకోమనడంలో అర్థం లేదు. అయినా మీరు ఉద్యోగం చేసేది డబ్బుకోసమేగా. రేపు పెళ్ళయ్యాక నా డబ్బు మీది కాదా!''

''చూడండి! మీ ఉద్యోగం మీకెంత ముఖ్యమో నా ఉద్యోగం నాకూ అంతే ముఖ్యం. నాలుగు వేలైనా, నాలుగు వందలైనా నా ఉద్యోగం నాకిచ్చే ఇండివిడ్యువాలిటీ మీ ఇష్టాలకి కార్బన్ కాపీలా బతుకుతూ మీ డాలర్ సంపాదన అనుభవించడంలో నాకు రాదు''

''స్ట్రేంజ్ మెంటాలిటీ'' భుజాలెగరేస్తూ అన్నాడతడు.

''వ్యక్తిత్వ వికాసం'' అన్నాను నేను.

''ఒకవేళ నేను మీ షరతులకి ఒప్పుకోకపోతే''

''వేరే సంబంధం చూసుకోవచ్చు''

షాకింగ్‌గా చూశాడతడు. తనని కాదంటున్నందుకు అతని అహం దెబ్బతిని ఉండవచ్చు.

''స్టబర్న్ గర్ల్'' ముఖం ఎర్రగా చేసుకుని గొణుక్కున్నాడు.

ఏ భాషలో చెప్తే ఏం నా బిరుదు నాకే ఇచ్చాడు.

పెళ్ళివారి నుండీ ఏ కబురూ రాకపోయేసరికి సంగతేంటో కనుక్కోవాలని వాళ్ళింటికెళ్ళారు నాన్న.

ఇంటికి రాగానే తల పట్టుకు కూర్చున్నారు.

''చదువుకుంది ఉద్యోగం మానేసి రానన్న

**ఆదుర్తి బాల**

దిట.'' నాన్న కోపం ముఖంలో ప్రస్ఫుట ా కనిపిస్తోంది.

విషయం అర్థమైంది అమ్మకి. నన్ను తిట్టిపోసింది. తప్పంతా నాదే వాళ్ళ దృష్టిలో.

కానీ వాళ్ళకేం తెలుసు? నన్ను నేను నిలుపుకోవడానికి ఎందరితో యుద్ధం చేయాల్ ్తోందో. మొండిదాన్ని కాబట్టి నెగ్గుకొస్తున్నాను. ప్రపంచంలో ఏ ఆడపిల్ల అయినా గాలి పీల్చినం స్వతంత్రంగా ఎండలోని వేడినీ, వెన్నెలలోని చ దనాన్నీ అనుభవించినంత స్వేచ్ఛగా తన భావాల్ని వ్యక్తీకరించగలగాలి. తనకిష్టమైన రీతిలో ించే హక్కు సంపాదించుకోవాలి. అందుకు ప ్టుదల (అందరి దృష్టిలో మొండితనం) కావాలి.

అన్నయ్య తన బాస్ కూతుర్ని చేసు ంటున్నాడుట. వాడి పెళ్ళికార్డు వచ్చేవరకూ ఆ ంగతి మాకెవరికీ తెలీదు.

నాన్న మండిపడ్డారు. అన్నయ్యకొచ్చే ట్నం మీద చాలా ఆశలు పెట్టుకున్నారు నాన్న. కులం గాని కోడలు దగ్గర చివరి రోజులు ఎలా గ ాలా అని ఏడ్చింది అమ్మ. పెళ్ళికి వెళ్ళకూడద అనుకున్నారు. కానీ... పేగు బంధం! తలకొరి పెట్టాల్సిన వాడూ మరి. ఇప్పుడు వెళ్ళకపోతే ఆ ోపం పెట్టుకుని మళ్ళీ ఇటువైపు రాడేమో అనే యం. వెళ్ళక తప్పదని అందరం వెళ్ళాం.

గెస్టుల్లాగే వెళ్ళి పెళ్ళి చూసి వచ ాం. మమ్మల్ని నాల్రోజులు ఉండమని కూడా న్లేదు వాడు.

అమ్మ దిగులుతో కృంగిపోతోంది. బాధ మర్చిపోడానికి నాన్న ట్యూషన్స్ చెప్పడం ప దలు పెట్టారు.

బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం... ఆ ్రేనించని అతిథులు.

బాల్యంలో తల్లిదండ్రుల రక్షణ ఎంత వసరమో వృద్ధాప్యంలో పిల్లల నుండి రక్షణ పెద్దలకూ అంతే అవసరం. అన్నయ్య వీళ్ళని తన దగ్గర ఉంచుకుంటాడని నమ్మకం లేదు నాకు. అమ్మానాన్నల బాధకీ, భయానికీ అభద్రతా భావమే కారణమని నాకు తెలుసు. కూతురయినా, కొడుకయినా నేనే అండగా ఉండాలనుకున్నాను వాళ్ళకి. నన్ను ప్రేమిస్తున్నానని, పెళ్ళి విషయంలో నా నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నాననీ అన్నాడు సంతోష్.

అమ్మా, నాన్నల బాధ్యత సంగతి చెప్పానతనికి.

''పెళ్ళికి ప్రేమ ముఖ్యం. కట్నకానుకల షరతులతో కూడింది పెళ్ళే కాదని అన్నావు గుర్తుందా'' అన్నాడు సంతోష్.

''గుర్తుంది'' అన్నాను నేను.

''అలాటింది మన పెళ్ళి జరగడానికి మీ అమ్మా, నాన్నల బాధ్యత మనం తీసుకోవాలనే షరతు పెట్టడం అన్యాయం. నీ లెక్క ప్రకారం పెళ్ళికి ఏ షరతులూ ఉండకూడదు.''

అర్థమయింది నాకు. అమ్మా, నాన్నల బాధ్యత తీసుకోవడం అతనికిష్టం లేదు. అందుకే ఈ డొంక తిరుగుడంతా.

''ఇది షరతు కాదు. మన కనీస బాధ్యత'' అన్నాన్నేను.

''ఆ బాధ్యత నీది కాదు, మీ అన్నయ్యది''

''అన్నయ్య పట్టించుకోనప్పుడు ఆ బాధ్యత నాదే అవుతుంది. నా కండిషన్‌కి ఒప్పుకుంటేనే మన పెళ్ళి'' నేను అంత ఖచ్చితంగా మాట్లాడగానే సంతోష్ ముఖం మాడిపోయింది.

''రేపు మనకి పిల్లలు పుడితే మనిద్దరి జీతంతో ఇంతమందిని పోషించగలమా?''

''మనకి తిండి, చదువూ, పోషణకి ఖర్చు చేసినప్పుడు మన తల్లిదండ్రులు ఇలాగే ఆలోచించారా?''

''ఊరికే వితండవాదం చేస్తావు. నేనే కాదు, ఏ మగాడూ పెళ్ళి చేసుకోడానికి ఇలాంటి షరతులకి ఒప్పుకోడు''

''అయితే ఇలాగే జీవితం గడుపుతా. ఇక మన పెళ్ళి ప్రసక్తి తేవద్దు''

''ఎంత మొండితనమో! నీ అందాన్ని చూసి ఏ రాజకుమారుడో నీ షరతులకి ఒప్పుకొని పెళ్ళి చేసుకుంటాడనుకుంటున్నావు కాబోలు..'' పళ్ళు పట పట లాడిస్తూ అన్నాడు సంతోష్.

ఇంటికొచ్చాక నాన్న అడిగితే జరిగింది చెప్పాను. నాన్నకి సంతోష్ గురించి తెలుసు.

''చెట్టంత కొడుకు వుండగా ఆడపిల్ల దగ్గర ఉండడం లోక విరుద్ధం తల్లీ. సంతోష్ చెప్పిన దాంట్లో నిజం లేకపోలేదు''

''అయితే మిమ్మల్ని ఇలా వదిలి నా సుఖం చూసుకోమంటారా?''

''అలా అని కాదు. మా కోసం నీ సుఖం వదులుకోవద్దంటున్నాను. ఇవాళ సంతోష్, రేపు ఇంకొకడు. ఎవరైనా ఇలాంటి షరతులకి ఒప్పుకోరు తల్లీ''

''అందరూ ఒకేలా ఉండరు నాన్నా. నాలాగా ఆలోచించేవాడు ఎక్కడో ఉండే ఉంటాడు. అతడు ఎప్పుడో ఎదురవకా మానడు''

నాన్న వేదాంతిలా నవ్వారు.

''నువ్వు మొండిదానివి కాదు తల్లీ. మంచిదానివీ, పట్టుదల గలదానివీ''

ఆ ప్రశంసలు పూలజల్లు కురిసినట్టుగా అనిపించింది నాకు. ✪

## కొత్త సంప్రదాయం

**లవర్ బాయ్ మహేష్‌బాబు నటిస్తు ్న కొత్త చిత్రం 'బాబీ' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఘువేంద్రరావు అసిస్టెంట్ శోభన్ మొదటిసారిగి దర్శకత్వం ్ స్తున్న ఈ చిత్రంలో గ్లామర్ హీరోయిన్‌గా పేరుతెచ్చుకున్న ఆర్తి అగర్వాల్ నటిస్తోంది. ఈ సినిమాకి సంబంధించిన అయిదు లో ోలని ఈ మధ్యే ఆర్తి అగర్వాల్ విడుదల చేసింది. ఈ లోగోల్లో ని సెలెక్ట్ చేయాలనే నిర్ణయాన్ని ప్రేక్షకులకే వదిలిపెట్టి కొత్త స ప్రదాయానికి నాంది పలికారు. 'నాకిది ఆరో చిత్రం. ఈ సినిమా ోసం కులూ మనాలి, స్విట్జర్లాండ్, జైపూర్‌లలో షూటింగ్ చేశా ఈ సినిమా నా కెరీర్‌ని మలుపుతిప్పునుంది' అంటున్నాడు మ ేష్‌బాబు.**

